**ప్ర) 1) యక్షగానం ప్రాచీనతను ఆవిర్భావాన్ని వివరించండి?**

**లేదా**

**యక్షగాన లక్షణాలను, వర్గీకరణను విశదీకరించండి?**

**లేదా**

**యక్షగాన వాఙ్మయ వైశిష్ట్యాన్ని సమీక్షించండి?**

**జ)** తెలుగులో గల అనేక సాహిత్య ప్రక్రియలలో యక్షగానం ఒకటి. యక్షగానం ప్రాచీనమైన దృశ్యాత్మకమైన దేశీయ ప్రక్రియ. ఆంధ్ర దేశంలోనే కాక తమిళనాడులోని తంజావూరు ప్రాంతంలోనూ, కర్ణాటకలో మైసూర్ ప్రాంతంలోనూ యక్షగాన ప్రక్రియ విలసిల్లింది. ఈ విశిష్ట కళా ఖండానికి దక్షిణాంధ్ర యుగం లోనే ప్రాచుర్యం లభించింది. ఇది మధుర కవితా శాఖకు చెందినది

**నిర్వచనం**:

యక్షగానం అనే పదం 'యక్ష' శబ్ధంనుండి పుట్టిందని అంటారు.యక్ష పదానికి జక్కు వికృతి. జక్కులు అనే పదం సాహిత్యంలోను, జానపదంలోనూ ప్రసిద్ధి గలది.యక్ష శబ్దానికి దేవత జాతి నాటకం అని అర్థం చెప్పవచ్చు. యక్షగానం కేవలం దృశ్య ప్రధానమైనదే గాక ప్రదర్శనలో నృత్త,నృత్యాత్మకమైనదిగా యుక్తమైన రచనగా మార్పు చెంది, సాహిత్య ప్రక్రియగా వెలసింది. గాన ప్రధాన వినోద క్రీడయే యక్షగానము.

**లక్షణాలు:**

యక్షగానం ప్రదర్శనాత్మకమైన ప్రక్రియ.

ఇది గానంతో పాటు నృత్యం,నృత్యాత్మకం,గేయధర్మం ప్రధానం.

యక్షగాన రచనా సామగ్రిలో ప్రధానాంశాలు ఇవి. తాళం ప్రధానమైన దరువు, రగడ ,ద్విపద, అర్థచంద్రికలు,ధవళ శోభలు,పద్యాలు,చిన్న చిన్న వచనాలు ఉంటాయి.

పద్యాలు, శ్లోకాలు, చూర్ణికలు,దండకాలు రచించడం ,శృంగార హాస్య రసాలకు ప్రాధాన్యం.

పాత్రల ప్రవేశం,వివిధ వృత్తుల వారి ప్రవేశం, వ్యాఖ్యాన శైలి ఉండడం,వాచిక ఆహార్యాలకు ప్రాధాన్యం.

దేశీయ పదజాలానికి పాత్రోచిత భాషకి సముచిత స్థానం.

**యక్షగానాల వ్యాప్తి:**

శ్రీనాథుడు భీమ ఖండంలో "గాంధర్వమయిన యక్షగాన సరణి" అన్నాడు. అన్నమాచార్యుని సంగీత లక్షణంలో
'యక్షగాన పదంచుల నవ్విధమున' అని పేర్కొనడం గమనార్హం.

**తొలి యక్షగానం:**

క్రీస్తుపూర్వం 15వ శతాబ్ది నాటి ప్రోలుగంటి చెన్న శౌరి రచించిన ' సౌభరిచరితమే' మొదటి యక్షగానంగా చెప్పవచ్చు, కానీ ఇది లభించటం లేదు. లక్ష్మీ కళ్యాణం, విప్రనారాయణ చరిత్ర కూడా ఇదే కాలానికి చెందినవని తెలుస్తోంది ,కానీ లభ్యం కాలేదు.కాబట్టి లభ్యమవుతున్న యక్షగానాలలో మొట్టమొదటి యక్షగానంగా 16వ శతాబ్ది చివరి ప్రాంతం నాటి కందుకూరి రుద్రకవి రచించిన ' సుగ్రీవ విజయాన్ని' పరిశోధకులు నిర్ణయించారు. 'అక్కమహాదేవి చరిత్ర' అనే యక్షగానం రచించిన బాల పాపాంబను ప్రథమాంధ్ర యక్షగాన కవయిత్రిగా పేర్కొంటున్నారు.

17వ శతాబ్ది యక్షగానాలకు స్వర్ణయుగం. రాజకవి అయిన రఘునాథ నాయకుడు,అతని కుమారుడైన విజయ రాఘవ నాయకుడు యక్షగానాలు రాశారు.

యక్షగానాలను శ్రవ్య ,దృశ్య,శ్రవ్య దృశ్యాత్మకాలుగా విభజించారు. మార్గ నాటకం,దేశీ నాటకం అనే మరొక వర్గీకరణ చేయబడింది. .

యక్షగానం తాంజావూరులో ఎక్కువగా ఉత్పత్తి అయింది.తాంజావూరు యక్షగానాలలో ఆనాటి ప్రజల జీవితం ప్రతిబింబించింది ఆధునిక కాలంలో కూడా యక్షగాన రచన కొనసాగుతోంది.

దేశి వాఙ్మయంలో యక్షగానం అక్షయ సాహితీ సంపదగా చెప్పవచ్చు. యక్షగానం పామరులను, పండితుల్ని సమాదరించిన విశిష్ట గీత ప్రబంధం. సంగీత,నృత్యం, భాషా ఛందస్సుల సమాహార స్వరూపం యక్షగానం.